AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.35/ఎస్.పి/తెలంగాణ తేది: 12-11-2020

ఆత్మీయులయిన జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులకు, రాష్ట్ర సమన్వయకర్తలకు

సాయిరాం!

## భగవాన్ బాబావారి 95వ దివ్య అవతరణ వేడుకలు:

సర్వజ్ఞులు, సర్వశక్తిమంతులు, సర్వవ్యాపకులైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 95వ దివ్య అవతరణ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందముగా, అంగరంగ వైభవంగా నిర్వహించడానికి భక్తకోటి సర్వం సిద్ధమైంది.

వివిధ ఆధ్యాత్మిక, విద్యా, సేవా కార్యక్రమాల నిర్వహణలో మనందరము భాగస్వాములమై సేవా సాధనలతో మన జీవితాలను పునీతము చేసుకోవడం సాక్షాత్తు అవతారమూర్తి ప్రేమకు నిదర్శనము.

ఒకసారి భగావాన్ బాబా వారు " అన్నిటికంటే గొప్ప అదృష్టం ఏమిటి ?" అని ప్రశ్నించారు. చాలా సమాధానాలు పిల్లలు చెప్పిన తర్వాత, భగవాన్ బాబావారు "అవతారమూర్తికి సమకాలీకులుగా జన్మించడం ఎంతో అదృష్టం. దానికి మించి, మానవాకారంలో ఉన్న సాక్షాత్తు అవతార పురుషుని గుర్తించగలగడం ఇంకా అదృష్టం. వారిని ప్రేమించడం మరీ అదృష్టం. వారు స్థాపించిన ఉద్యమములో ఒక పనిముట్టుగా సేవలు నిర్వహించడం మరీమరీ అదృష్టం" అని సెలవిచ్చారు.

- రెండవ పేజీ

ఇంతటి మహద్భాగ్యాన్ని ప్రసాదించిన మన తల్లి, తండ్రి, గురువు, దైవమైన పరిపూర్ణ ప్రేమమూర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి 95వ జన్మదిన వేడుకలను అందరం కృతజ్ఞతగా, యథాశక్తి ఇంటిల్లిపాది జరుపుకుందాం. ఇప్పుడున్న స్థితిగతులను బట్టి మందిరాలలో 23 నవంబర్ నాడు జన్మ దినోత్సవం జరుపుకోలేనివారు తమ ఇండ్లలో కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో, ఇరుగు పొరుగు వారితో స్వామి ప్రేమను పంచుకుంటూ జన్మదినోత్సవం జరుపుకోవడానికి రాష్ట్ర ఆధ్యాత్మిక విభాగం వారు తయారుచేసిన ప్రణాళికను జతపర్చడమైనది.

అందరం భగవానుడి పుట్టు పండుగను అత్యంత భక్తి, శ్రద్ధలతో ఆనందముగా మన గృహములలో యథాశక్తి నిర్వహించుకుని శ్రీవారి అనుగ్రహ ఆశీస్సులను అందుకుందాం.

23వ తేది మందిరములో నిర్వహించు వారు ఆ వారములో ఏదేని ఒక రోజు తప్పక తమ గృహములలో కూడా స్వామివారి జన్మదినోత్సవం నిర్వహించుకోవచ్చు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్

ఓంశ్రీసాయిరాం

# శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ

# (ఆధ్యాత్మిక విభాగము)

## భగవాన్ బాబావారి 95వ దివ్య అవతరణ వేడుకలు:

జిల్లా అధ్యక్షులు / కార్య నిర్వాహక అధ్యక్షులకు ఆత్మీయ సాయిరామ్.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 95వ జన్మదినోత్సవ వేడుకలు ప్రపంచమంతటా అంగరంగ వైభవంగా జరుపుకునే విషయం అందరకూ సువిదితమే. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ జన్మదినోత్సవ కార్యక్రమములను మందిరాలలో జరుపుకోలేనివారూ, మందిరాలకు ప్రస్తుత పరిస్థితుల్లో వెళ్లలేని వారూ తమ తమ స్వగృహాలలోనే మన 'భగవానుని దివ్య జన్మదినోత్సవవేడుకలు' జరుపుకునే అవకాశం స్వామి ప్రసాదించారని ఆనందిస్తూ ఆ పరమ పండుగ దినాన్ని ఆత్మీయతతో, ఉత్సాహంగా యథాశక్తి జరుపుకుందాం.

ముందు రోజే ఇల్లంతా శుభ్రం చేసుకుని, స్వామి తమ పుట్టినరోజు పండుగ జరుపుకోవడానికి మన ఇంటికి వస్తున్నారన్న సంబరంతో_ _ _

1. కాంపౌండ్ వాల్ సీరియల్ బల్బుల కాంతితో కానీ, 95 ప్రమిద దీపాలతో కానీ అలంకరణ (శక్తి కొలది) చేసుకోవాలి.
2. తోరణాలు, పూలదండలు గుమ్మాలకు కట్టుకోవాలి.
3. ఇంటిముందు కళ్ళాపి జల్లి, స్వాగత రంగవల్లికలతో స్వామిని ఆహ్వానించుకోవాలి.
4. ఒకటి లేదా రెండు ఫ్లెక్సీ బానర్లను కట్టుకోవాలి (నమూనా జతపరచడమైనది).
5. స్వామివారి ప్రభాత సేవ: ప్రతి ఇంటిలోనూ ఉదయం సుప్రభాత సమయములో అఖండజ్యోతిని వెలిగించి రోజంతా దేదీప్యమానంగా వెలిగేలా చూసుకోవాలి.
   a) బ్రహ్మముహూర్తంలో లేచి శుభ్రంగా తయారై ఉదయం 5 గంటలకు 21 సార్లు ఓంకారం, అనంతరం సుమధుర సుప్రభాత పఠనం మరియూ జప ధ్యానములు చేసుకోవాలి.
   b) నగర సంకీర్తన లాగానే మనలో మనమే చక్కని భజనలు పాడుకుని మంగళ హారతి ఇవ్వాలి.
   c) తదుపరి నాదస్వరం మంగళ వాయిద్యాలతో ( యూట్యూబ్ లేదా ఇతర మాధ్యమముల ద్వారా) గృహమంతా శోభించాలి.

6. ఇంట్లో అందరమూ నూతన / మంచి వస్త్రాలు ధరించి స్వామి దగ్గర కూడా ఒక జత లేదా అంతకు మించి సమర్పించుకోవాలి.

7. ఉదయం గం.10.00లకు (కొద్దిమంది బంధుమిత్రులు, ఇరుగుపొరుగు పిల్లలను, పెద్దలను కూడా ఆహ్వానించుకుని తగిన ప్రసాదం ఏర్పాటు చేసుకొని వారితో బాటుగా) శ్రీవారి అష్టోత్తరసహిత షోడశోపచార పాదుకాపూజ లేదా వారివారి శ్రద్ధ మరియు శక్త్యానుసారంగా పూజను నిర్వహించుకోవాలి.

8. పూజ అనంతరం స్వామివారికి సమర్పించిన వస్త్రములు ఎవరైనా దీనులకు స్వామివారిప్రసాదముగా అందించాలి.

9. స్వామివారికి నివేదించిన ప్రసాదమును బంధుమిత్రులతో ఇంటిల్లిపాది స్వీకరించడమే కాక, వస్త్రములు సమర్పించిన వారికి లేదా మరెవరైనా అర్హులైన నారాయణులకు వితరణ చేయాలి.

10. గృహమును వీలైనంతవరకుశక్తికి తగ్గట్టుగా రంగుల బెలూన్లు, కాగితముపై స్వామివారి సందేశాలు అక్కడక్కడ అతికించి, చిన్న చిన్న పతాకాల తోరణాలు, విద్యుద్దీపాలంకరణ వంటి వాటితో నయనమనోహరంగా అలంకరణచేసుకొని, సాయం సమయపు డోలోత్సవమునకై ఏర్పాట్లు కూడా చేసుకోవాలి.

11. a) చిన్నారులకు సరదా పోటీలు, భజన అంత్యాక్షరి వంటివి ఆడించవచ్చు.

b) పిల్లలకు చాక్లెట్లు, బిస్కిట్లు లేదా నోటుబుక్కులు, పెన్సిళ్ళు లేదా స్వామివారి చిన్న కథలపుస్తకాలు వంటివి ఇవ్వచ్చును.

c) స్వామివారి సందేశాలు రాసిన కాగితాలు చుట్టి పెట్టి వచ్చినవారిని తలొకటి తీసుకునిచదవమనాలి. సందేశాన్ని బట్టి మనకి తెలిసిన విశ్లేషణ చెయ్యాలి. ఒక విభూధిపాకెట్,స్వామివారి ఫోటో ఇవ్వవచ్చును.

d) సాయంకాలం గం.04.00లకుస్వామి వారికి పూల అలంకరణ సేవ.

12. సాయం సమయం:

a) 06-00గంటలకు నామస్మరణ.

b) 07-00గంటలకు డోలోత్సవం.

c) 08-00గంటలకు చిరు సత్సంగం.

d) 08-15గంటలకు స్వామి దర్శనం... (వీడియో)

e) 08-45గంటలకు స్వామికి ప్రసాద నివేదన.

f) Cakeలేదా జున్ను cutting (Egg less cakeముందుగా orderఇచ్చి చేయించుకోవచ్చు)చేయించి లేదా మరి ఏ ఇతర ప్రసాదమైనా నివేదన.

g) 09-00గంటలకు మహా మంగళ హారతి. విభూతి మంత్రము, నివేదన చేసిన ప్రసాద వితరణ.

h) కొత్తవారు తిరిగి వెళ్ళేటపుడు స్వామివారి బహుమతిగా తులసి మొక్కల వంటివి లేదా స్వామి వారి పుస్తకం అందచేయవచ్చును.

ఉదయం నుండి జరిగిన విశేషాలు మరొక సారి గుర్తు చేసుకుంటూ, ఇంత చక్కని అనుగ్రహం అందించిన స్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పుకుని వేడుకలును సుసంపన్నం చేసుకుందాము.

-: జై సాయిరామ్ :-